శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**వింజమూరు, మే24(ప్రభాతవార్త:** రాష్ట్రంలోని స్వయం సహాయకుల గ్రూప్ (ఎస్‌హెచ్‌జి) మహిళల ఆర్థిక అభివృద్ధే ధ్యేయంగా చేయూత మహిళామార్ట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని డిఆర్‌డిఎ పిడి కె.వి.సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన మహిళామార్ట్ ప్రారంభానికి ఆయన హాజరయ్యారు. ముందుగా పిడి సాంబశివారెడ్డికి పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సంఘ డైరెక్టర్ ఎస్తేరమ్మతో కలసి ఆయన మార్ట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి స్వయం సహాయక సంఘం మహిళ వ్యాపార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అదే విధంగా సుస్థిర జీవనోపాదితోపాటు వారి కుటుంబ స్థితి గతులను మెరుగుపరచుకోవాలనే లక్ష్యంతో చేయూత మహిళామార్ట్‌లను ఏర్పాటు చేశారన్నారు. నాణ్యమైన నిత్యావసర సరుకులు తక్కువ ధరకే అందిస్తారన్నారు. మహిళలు ఆర్థిక సాధికారతను సాధించడం మార్ట్‌ల ఏర్పాటు ఉద్దేశమన్నారు. ప్రసుత్తం మహిళలు తమ స్వయం శక్తితో స్వయం సహాయక బృందాలు తమ వాటా ధనంతో బయట ఉంటున్న సూపర్‌మార్కెట్‌లకు ధీటుగా ఈ మార్ట్‌ను ఏర్పాటు చేశారన్నారు. మార్ట్ ద్వారా జరిగిన వ్యాపారంలో వచ్చిన లాభాలను సభ్యులకు వాటాధనంగా అందిస్తారన్నారు. సంఘ సభ్యులకు అవసరమైన వస్తువులు ఆర్డర్ పెడితే డోర్‌డెలివరీ చేస్తారన్నారు. మార్ట్ ద్వారా నలుగురికి ఉపాది కలిగిందన్నారు. డిఆర్‌డిఎ ఎపిడి రాజు, చేయూత డిపిఎం వి.తిరుపతయ్య, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ ఎం.రమణ, ఇన్‌చార్జ్ ఎసి ఖాజారంతుల్లా , ఎపిఎం సాల్మన్‌రోజ్, సిసిలు ,విఒఎలు, చేయూత మార్ట్ జనరల్ సెక్రటరీ బుజ్జమ్మ , ట్రెజరర్ సుమతి పాల్గొన్నారు.

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీతో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి భేటీ



**నెల్లూరు, మే24 ప్రభాతవార్త-విద్య** వెలగపూడి సచ్చివాలయంలో బుధవారం రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్‌తో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భేటీ అయా ్యరు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి మాట్లాడుతు ఉపాధ్యాయ బదిలీల్లో నెలకొన్న కొన్ని సమస్యలను గురించి చర్చింటం జరిగిందన్నారు. అలాగే ప్రయివేట్ విద్యాసంస్థ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. తమ సమస్యలను కూలంకషంగా విన్న ప్రిన్సిపల్ సె క్రెటరీ సానుకూలంగా స్పందించారని, త్వరిత గతిన సమస్యల సాధనకు కృషిచేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**నెల్లూరు, మే24 ప్రభాతవార్త-విద్య** బుధవారం జిల్లా వ్యాప్తంగా 72 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైయాయి. ప్రదమ సంవత్సరం విద్యార్థులకు 9గంటలనుండి 12 గంటలవరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2.30 గంటలనుండి సాయంత్రం5.30 గంటల వరకు రెండు సెషన్స్‌లో పరీక్షలు నిర్వహించారు. కాగా తొలి రోజు పరీక్షల్లో ప్రదమ సంవత్సరం విద్యార్థులు 6650మంది హాజరు కావాల్సి ఉండగా 6319మంది హాజరైయ్యారు. 331మంది గైర్హాజరైయ్యారు. ఒకేషనల్ విదా ్యర్థులు 185మంది హాజరు కావాల్సి ఉండగా 156మంది హాజరు అయ్యారు. 29మంది గైర్హాజరైయ్యారు.

ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 1210 మంది హాజరు కావాల్సి ఉండగా 1092 మంది హాజరుఅయ్యారు. 118మంది గైర్హాజరైయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 265మంది హాజరు కావాల్సి ఉండగా 233మంది హాజరైయ్యారు. ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి వరప్రసాద్‌రావు నెల్లూరు నగరంలో నారాయణ, శ్రీచైతన్య కేంద్రాలతోపాటూ బుచ్చి, సంగం, ప్రాంతాల్లో పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు అన్నీ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేశామని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యశాఖ సహాయంతో అన్నీ కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవకతవకలను పాల్పడినా తాము ఉపేక్షించబోమన్నారు. ఈ కార్యక్రమంలో డిఈసీ సభ్యులు, సిట్టంగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పిల్లల ఆరోగ్య పురోగతి లక్ష్యాలపై దృష్టిసారించాలి



**నెల్లూరు కార్పొరేషన్, మే24, ప్రభాతవార్త** అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోగల గర్భిణులు, తల్లులు, పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి ఆరోగ్యం పెంపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా స్త్రీ, శిశు సంక్షేమానికి అమలు జరుగుతున్న కార్యక్రమాల పురోగతి లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ హరినారాయణన్ సెక్టార్ వారీగా, ప్రాజెక్టు వారిగా సిడిపివోలు, సూపర్‌వైజర్లు, సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారీచేశారు.

ముఖ్యంగా రక్తహీనత కలిగిన గర్భవతులు, బాలింతలు, తక్కువ ఎత్తు, బరువు, ఉన్న పిల్లల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అర్హత కలిగిన 0-6సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్ర పరిధిలోకి తీసుకొస్తూ, పిల్లల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. లెక్కల్లో తేడాలు నమోదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక ఆర్థిక స్థితికి అనుగుణంగా వారి కుటుంబపరిస్థితిని అర్థం చేసుకొని తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లలు, రక్తహీనత గల గర్భవతులు, తల్లుల ఆరోగ్యం పెంపొందించే దిశగా ఉద్యోగ బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. విధినిర్వహణలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సౌజన్య, సిడిపిఓలు, అసిస్టెంట్ సిడిపిఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## సెలవుపై వెళ్లిన శివారెడ్డి మళ్లీ కమిషనర్‌గా బాధ్యతలు



**కావలి, మే 24 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి మూడు నెలల క్రితం సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఇక ఆయన ఇక్కడికి రారన్న ప్రచారాన్ని అధికార పార్టీ నేతలు, మున్సిపల్ వర్గాలు చేపట్టడం జరిగింది. దీంతో ఈ మున్సిపాల్టీలో డిఇగా పనిచేస్తున్న శ్రీనివాసరావు ఇన్‌చార్జ్ కమిషనర్‌గా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నపళంగా సెలవుపై వెళ్లిన శివారెడ్డి బుధవారం కావలి కమిషనర్‌గా తిరిగి విధుల్లో చేరారు. దీంతో అధికార పార్టీ నేతలు, మున్సిపల్ వర్గాలు ఖంగుతిన్నారు. కమిషనర్‌గా శివారెడ్డి మళ్లీ కుర్చీలో కూర్చున్నారన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో పట్టణంలో తీవ్ర సంచలనం అయింది.

# జగనన్న విద్యాదీవెన పథకం విద్యార్థులకు ఓ వరం




**నెల్లూరు కార్పొరేషన్, మే24, ప్రభాతవార్త** పేద కుటుంబాల్లోని విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదువుకుని, ఆయా కుటుంబాల ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదవిద్యార్థుల ఉన్నత చదువులకు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగనన్న విద్యా దీవెన రెండో త్రైమాసిక నిధులు జమ కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా కోవూరు నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించగా నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల్లో జగనన్న విద్యాదీవెన పథకం ఎంతో ప్రధానమైనదన్నారు. సమాజంలో చదువుకు పేదరికం అడ్డు రాకూడదనే లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్మంట్ పథకానికి శ్రీకారం చుట్టారని, ఈ పథకం వలన పేదరికంతో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాల్లోని విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందగలిగారని, తండ్రి స్ఫూర్తితో జగన్‌మోహన్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన కార్యక్రమాలు ప్రవేశపెట్టి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు.

జగనన్న విద్యాదీవెన కింద రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 26.98లక్షల మంది విద్యార్థులకు 10636కోట్లు ఖర్చు చేశారని, ఈ త్రైమాసికానికి సంబంధించి 9.95లక్షల మంది విద్యార్థులకు 703కోట్ల రూపాయలు విడుదల చేయగా ఇందులో జిల్లాకు సంబంధించిన మొత్తం 37485మంది విద్యార్థులకు సుమారు 34.36కోట్లను విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా ముఖ్యమంత్రి జమచేశారని మంత్రి చెప్పారు.

కళాశాలలకు కాకుండా తల్లుల ఖాతాలో నగదు జమ చేస్తే వారికి కళాశాలల నిర్వహకులను ప్రశ్నించే హక్కు, బాధ్యత ఉంటుందని, అందుకే తల్లుల ఖతాలో జమచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసీసంక్షేమ అధికారి వెంకటయ్య, మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలాదేవి, హాస్టళ్ల సంక్షేమ అధికారులు, వార్డెన్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గోలగమూడిలో కృత్రిమ అవయవాలు తయారీ కేంద్రం ప్రారంభం



**వెంకటాచలం మే 24 ప్రభాతవార్త** దివ్యాంగులకు అండగా నిలవలనే ఉద్దశంతో కృత్రిమ అవయవాలు కోసం దివ్యాంగులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని గోలగమూడిలో 4 ఎకరాలు స్థలములో 6 కోట్లతో భగవాన్ మహవీర్ జైన్ రిలీఫ్ ఫౌండేషన్ ట్రస్ట్ సహకారంతో మరియు తిరుపతి బర్డ్ హస్పటిల్ పూర్వ డైరక్టర్ డాక్టర్ గుడారు జగదీష్, సూచనలతో బుదవారం కృత్రిమ అవయవాలు కేంద్రాన్ని మహవీర్ జైన్ పౌండేషన్ అదినేత పీసి పరూక్‌తో కలిసి ఈవో బాలసుబ్రహ్మణ్యం ట్రస్ట్ సభ్యులు కృత్రీమ అవయవాలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈవో మాట్లడుతూ గోలగమూడి అశ్రములో నిత్యం అన్నదానం, విద్య వైద్యం ఏర్పాటు చేసి ఉచితంగా అందిస్తున్నామన్నారు. దివ్యాంగులు అవయవాలుకోసం బయట రాష్ట్రాలకు వెళ్లీ రెండు, మూడు ఉండి అవయవాల కోసం ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి తెలుపడంతో ప్రభుత్వ సహకారంతో స్థలం ఏర్పాటు చేసి దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు తయారు చేసి అందజేయటం జరుగుతుందన్నారు. నెల్లూరు చిత్తూరు, ప్రకాశం జిల్లా మరియు ఇతర జిల్లాకు సంబదించిన దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు కోసం ముందుగా పేర్లు నమోదు చేసకుంటే పది మంది పేర్లు నమోదు కాగానే వారిని పిలిపించి పరీక్షలు నిర్వహించి అవసరమైన కృత్రియ అవయవాలు అందజేచటం జరుగుతుందన్నారు. అవయవాలు కోసం వచ్చే దివ్యాంగులకు ఉచితంగా వసతి, బోజనం సౌకర్యం కల్పించబడును. ఈఅవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసురోవాలని సూచించారు. కృత్రియ అవయవాలు నమోదు కోసం 6305418947 ఫోన్ నెంబర్ సంప్రదించగలరు. జయభారత్ పిజియోదెరపి వేణుగోపాల్‌రెడ్డి, టి రమణయ్య ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ప్రారంభించిన మంత్రి కాకాణి




**మనుబోలు, మే24, ప్రభాతవార్త:** భారతదేశ చరిత్రలో 2750రూపాయలు ఇచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్‌ప్రాసెసింగ్ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి అన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో రెండవరోజు గడప, గడపకు ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసి సచివాలయం రైతుబరోసాకేంద్రం ప్రారంభించి విలేఖర్లతో మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో89సచివాలయాల పరిదిలో 88సచివాలయాలలో గడప, గడపకు కార్యక్రమం పూర్తయిందని చెప్పారు. చెర్లోపల్లి గ్రామంలో ఈకార్యక్రమం ముగిసిందని వివరించారు. ఈనేపద్యంలో సర్వేపల్లి గ్రామంలో ఈనెల 28వతేది ముగింపుకార్యక్రమం గ్రాండ్‌గా చేస్తున్నట్లు చెప్పారు. చెర్లోపల్లి గ్రామంలో రైతుబరోసాకేంద్రంవద్ద బహిరంగ సభలోకూడా మంత్రి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆగ్రామ వై.సి.పి నాయకులు బుజ్జిరెడ్డి, రమణకుమార్‌రెడ్డి సోదరులను మంత్రి అభినందించారు. వ్యవసాయాదికారులు వెంకటసుబ్బారెడ్డి, శివనాయక్, సుధాకర్‌రాజు, మంత్రికి సాలువాకప్పి సన్మానించారు.

**పార్టీలో చేరికలు...**

చెర్లోపల్లి గ్రామంలో తెలుగుదేశంపార్టీకి చెందిన చిల్లకూరు మోహన్‌రెడ్డి సమక్షంలో 15మంది టి.డి.పి నాయకులు వైకాపాలో చేరారు. ఈసందర్బంగ మంత్రి కాకాణి వారికి కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఎం.పి.పి గుండాల వజ్రమ్మ, డిప్యూటి తహసిల్‌దరార్ కె.బాలకోటమ్మ, ఎం.పి.డి.ఒ గండవరం వెంకటేశ్వర్లు, డి.ఇ సూర్యచంద్రశేఖర్, వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి, నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, పార్టీనాయకులు నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ చెముడుగుంట వెంకటేశ్వర్లు, ఎం.పి.టి.సి గుమ్మడి వెంకటసుబ్బయ్య, విచ్చేశారు. ఈకార్యక్రమం విజయవంతంచేసినందుకు వైకాపా నాయకులు బుజ్జిరెడ్డి, రమణకుమార్‌రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రధాన డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టండి



**నెల్లూరు కార్పొరేషన్, మే24, ప్రభాతవార్త** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని ప్రధాన డ్రైను కాలువల్లో వ్యర్థాలు చేపట్టాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను అదేశించారు. కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరవ్యాప్తంగా డ్రైన్లు కాలువలను అనుసంధానిస్తూ ఉన్న ప్రధాన మురుగుకాలువల్లో పారుదల ఆగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన సాంకేతిక యంత్రాల సహయాంతో ముందస్తు జాగ్రత్తలను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని, 15రోజులకు ఒకసారి పురోగతి నివేదికలను ఫోటోలు, వీడియోల రూపంలో అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా బోడిగాడితోట, దొంతాలి డంపింగ్‌యాడ్‌లో చెత్త పేరుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వర్షాకాలం సమయానికి ఆయా యార్డులను డంపింగ్ ఫ్రీగా తీర్చిదిద్దాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయాల అమెనిటీస్ కార్యదర్శుల సేవలను మరింత విస్త్రతం చేయాలని, అవసరమైన అన్ని చోట్లా కార్యదర్శుల సహకారాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈలు సంజయ్, చంద్రయ్య, శేషగిరిరావు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్

**కావలి రూరల్, మే 24 ప్రభాతవార్త** పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో ప్రవేశాల కోసం ఎపి పాలిసెట్ కౌన్సిలింగ్ ఈ నెల 25వ తేది నుండి ప్రారంభంకానున్నట్లు కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ తెలిపారు. పాలిసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు తమకు సమీపంలోని కేంద్రాల్లో హాజరుకావచ్చునని తెలిపారు.

ఈ నెల 25వ తేది నుండి జూన్ 1వ తేది వరకు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి ర్యాంకుల వారీగా ఈ నెల 29 నుండి జూన్ 5వ తేది వరకు ఫిజికల్‌గా హాజరై సర్టిఫికేట్లు వెరిఫై చేయించుకోవాలని తెలిపారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు ఒరిజనల్ సర్టిఫికేట్లతో పాటు రెండు సెట్లు జెరాక్స్ కాపీలు తీసుకురావాలని తెలిపారు. జూన్ 1వ తేది నుంచి 6వ తేది వరకు ఆప్షన్లు నమోదు చేసుకోవాలని 7వ తేదిన ఆప్షన్లు మార్పునకు అవకాశం వుందని తెలిపారు. జూన్ 9న సీట్లు కేటాయింపు వుంటుందని తెలిపారు. ఎస్టీ కేటగిరి విద్యార్థులు తమకు దగ్గరలోని జిపిటి నెల్లూరులో కానీ ఒంగోలు కేంద్రంలో మాత్రమే హాజరుకావాలని తెలిపారు. స్పెషల్ కేటగిరి విద్యార్థులు (పిహెచ్, క్యాప్, ఎన్‌సిసి, స్పోట్స్ అండ్ గేమ్స్) విజయవాడ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కేంద్రాలలో హాజరై తమ సర్టిఫికేట్లు పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ కోరారు.

## హజ్ యాత్రికుల వివరాలు అందించాలి

**నెల్లూరు మే 24, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వ ఆదేశాల మేరకు హజ్ యాత్రలకు వెళ్ళే యాత్రికుల వివరాలను నెల్లూరు జిల్లాలో ఉన్న ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు వారు తీసుకువెళ్ళే ఆయా యాత్రికుల వివరాలను నగరంలో సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో అందచేసి, వ్యాక్సినేషన్, ధృవీకరణ పత్రాలను తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య బుధవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఆసుపత్రినే రక్షణ కవచంగా మార్చిన అవినాష్‌రెడ్డి



**నెల్లూరు మే 24, ప్రభాతవార్త-వైద్యం** : వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడుగా ఉన్న ఎంపీ అవినాష్‌రెడ్డి సీబిఐ అరెస్టు చేస్తుందనే భయంతో, కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రినే రక్షణ కవచంగా చేసుకుని దాకున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆంజనేయరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక బాధ్యత గల లోక్‌సభ సభ్యుడు, ముఖ్యమంత్రి తమ్ముడు అయిన అవినాష్‌రెడ్డి తల్లికి బాగాలేదనే నెపంతో సీబిఐ నుండి తప్పించుకునేందుకు ఆయన కూడా విశ్వభారతి ఆసుపత్రిలో చేరి, వందలాది మంది అనుచరులను అక్కడ తనకు అండగా ఉంచుకున్నాడని విమర్శించారు. ఆసుపత్రి ఆవరణలో అరెస్టు చేయాలంటే పోలీసులకు, సీబిఐకి కష్టతరమని అవినాష్‌రెడ్డి వారికి దొరకకుండా ఉండేందుకే ఆసుపత్రిని ఎంచుకున్నాడని తెలియచేశారు. ఆసుపత్రి ఆవరణలో తివాచీలు పరచి వైసీపీ నాయకులను ఉంచుకుని పండుగ వాతావరణాన్ని సృష్టించుకున్నాడని ఆయన ఆరోపించారు. ఇలాంటి వ్యక్తికి లోక్‌సభ సభ్యుడిగా కొనసాగే అర్హత ఉందాని కర్నాటి ప్రశ్నించారు. బాధ్యత గల అవినాష్‌రెడ్డి నువ్వు బాధ్యత గల లోక్‌సభ సభ్యుడివి అయితే తక్షణమే సీబిఐకి అనుకూలంగా వ్యవహరించాలని సవాల్ విసిరారు. నీలాంటి వాళ్ళు లామేకర్లని తద్వారానే సీబిఐ అనే రాజ్యాంగ సంస్థ ఏర్పడిందన్నారు. లోక్‌సభ, రాజ్యసభలోని సభ్యులు గతంలో ఏర్పచిన సంస్థ సీబిఐ అన్నారు. నువ్వు చట్టాలని చేసే లామేకర్ అయి ఉండి ఆ చట్టాన్నే ధిక్కరించడం హేయమన్నారు. సీబిఐ విచారణకు హాజరు కారాని, హాజరైతే అరెస్టు చేస్తారనే భయమాని ఆయన ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు ఉండడాన్ని చూస్తుంటే ప్రజాస్వామ్యంలో ఉన్నామో ఆటవీక రాజ్యంలో ఉన్నామో అర్ధం కావడం లేదన్నారు. సీబిఐ, కేంద్ర బలగాలు ఆయనను అరెస్టు చేసేందుకు ఆసుపత్రి వద్దకు వస్తే ఆయన ఏర్పాటు చేసుకున్న మనుషుల్లో సంఘ విద్రోహక కార్యకలాపాలకు పాల్పడితే అక్కడ ఉన్న రోగులకు ఏమైనా అయితే, దానికి పూర్తిగా జగన్‌దే బాధ్యతని ఆయన వెల్లడించారు. సీఎం మీద సీబిఐ, ఈడీ ఆరోపణలు వచ్చాయి అయితే మీరు కోర్టులకు వెళ్ళారు, 16నెలలు జైలు శిక్షను కూడా అనుభవించడం జరిగిందన్నారు. జగన్ సీఎంగా ఉండి అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయించకుండా ఉండడంలో ఆంతర్యమేమిటని, అతను అరెస్టు అయితే సీఎం కూడా జైలుకు పోవాల్సివస్తుందనే ఆలోచనతో అవినాష్‌రెడ్డి వేస్తున్న డ్రామాలకు మద్ధతు ఇస్తున్నట్లుందనే అనుమానాన్ని కర్నాటి వ్యక్తంచేశారు. అవినాష్‌రెడ్డి అరెస్టు అయితే విచారణలో ఏవరెవరి పేర్లు బయటకు వస్తాయో అనే ఆందోళనలో జగన్ ఉన్నాడనే అనుమానాన్ని వ్యక్తపరచారు. సిబిఐ విచారణకు అవినాష్‌రెడ్డి హాజరు కావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లోక్‌సభ సభ్యుడుగా కొనసాగే అర్హతా లేదన్నారు. విచారణకు రాని తరుణంలో నీతినిజాయితీ ఉంటే లోక్‌సభకు రాజీనామా చేయాలని కర్నాటి డిమాండ్ చేశారు. గతంలో టీడీపీ సిబిఐని ఈ రాష్ట్రంలో అడుగుపెట్టనివ్వమని చంద్రబాబు, ఆయన నాయకులన్నారు. నేడు అవినాష్ అరెస్టు విషయంలో సిబిఐ ఎందుకు అలసత్వం వహిస్తోందని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ నేతలు దేశ సార్వభౌమాధికారం ఏమైపోతోందని అంటున్నారని, అయితే దేశసార్వభౌమాధికారానికి ఎలాంటి భంగంలేదని, దేశం మోదీ నాయకత్వంలో సుభిక్షంగా ఉందని కర్నాటి స్పష్టం చేశారు. భారతదేశ చరిత్రలో జూన్ 25న ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని విధించిన రోజని అది ఒక చీకటి రోజన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు కేంద్రం ఏమి చేసింది అనే విషయాన్ని మొదట విలేఖరుల ద్వారా సమావేశాలను ప్రారంభించి, అన్ని వృత్తుల వారితో సమావేశాలు నిర్వహించి తెలియచేస్తామని వివరించారు. గతంలో మోదీ అధికారంలోకి వచ్చేవరకు దేశంలో ఎక్కడా సెల్‌ఫోన్ల ఫ్యాక్టరీ ఒక్కటి లేదని, మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత నేడు 200 సెల్‌ఫోను తయారి ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. ఫోన్ల ఎగుమతి చేసేదాంట్లో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉన్నామని పేర్కొన్నారు. 2024లో మోదీ చేసిన పనులను చెపుతూ 400 లోక్‌సభ సభ్యులను చేసుకోవాలనే ఉద్దేశ్యంతో బీజేపీ పనిచేస్తోందన్నారు. ఈ సమావేశంలో నాయకులు పరశురామ్, కాయల.మధు, కుడుముల.గిరికుమార్‌గౌడ్, ప్రసన్నమ్మ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందన కార్యక్రమం



**నెల్లూరు సిటీ,మే24,ప్రభాతవార్త**: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ నియోజకవర్గం ఇంచార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనలతో 23వ యడివిజన్ కార్పొరేటర్ దుద్దగుంట శ్రీనివాసులు రెడ్డి(ఒరిస్సా) ఆధ్వర్యంలో వాలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించారు.డివిజన్ పరిధిలోని పడారుపల్లి,రాజువారి వీధి01,పోలే రమ్మ చెట్టువీధి1,2,ఇందిరమ్మకాలనీ వాలంటీర్లకు డివిజన్ కార్పొరేటర్ దద్దుగుంట శ్రీనివాసులురెడ్డి,ఇంఛార్జి పాతపాటి పుల్లారెడ్డి వాలంటీర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి గడపగడపకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు .కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఓటు వేయని వారికి సైతం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని వాలంటీర్లకు తెలియజేశారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా క్లస్టర్లో కుటుంబసభ్యులుగా సేవలు అందించి తోడుగా ఉంటామని తెలిపారు.తమ సేవలతో అందరి మన్ననలు పొందుతున్న వాలంటీర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వైసీపీ నాయకులు,కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాటలు వినే పరిస్థితులో ప్రజలు లేరు

**నెల్లూరు సిటీ,మే24,ప్రభాతవార్త:** నవైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గుర్తుకురాని పోరాటాలు,ఉద్యమాలు ఇప్పుడెందుకు గుర్తుకొస్తున్నాయని నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని ఎస్‌టిఎస్‌సిడిసి మైనారిటీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు పాలకీర్తి రవి,స్వర్ణ వెంకయ్య తెలిపారు.నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం పోరాటం అంటూ మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై మండిపడ్డారు.ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ధైర్యంగా ఎదుర్కోలేక నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.పాస్టర్లకు గౌరవవేతనం వంటి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని గుర్తుచేశారు.రానున్న ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకోవడం ఖాయమని తెలిపారు.ఓటమి భయంతోనే కుల,మతాల మధ్య చిచ్చుపెట్టే కార్యక్రమాలు చేపడుతు న్నారనివిమర్శించారు. వందలకోట్ల ఆస్తులను కూడబెట్టే ఆలోచనతో పని చేసిన ఎమ్మెల్యేలకి ఇప్పుడు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు రాజేష్,స్వర్ణ,జీవన్,ప్రసాద్,దాసు,ఆశోక్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి ప్రతి రూపాయి రికవరీ చేయకుంటే చర్యలు తప్పవు

**కలువాయి మే 24 ప్రభాతవార్త:** మండలంలోని పలు ప్రాంతాలలో స్త్రీనిధి ద్వారా రావలసిన రికవరీని ప్రతి రూపాయి రికవరీ చేయకుంటే చర్యలు తప్పవని ఎజిఎం కామాక్షయ్య తెలిపారు. స్దానిక వెలుగు కార్యాలయం నందు ఏపిఎం స్రవంతి ఆద్వర్యంలో స్త్రీనిధి రికవరీపై సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిసిలు, ఇఎలు, సిబ్బంది పాల్గోన్నారు.పిఎంజెజెబివై,పిఎంఎస్‌బివై ధరఖాస్తులు ప్రతి సంఘ సభ్యురాలికి గురువారం లోపు బ్యాంకులో అందజేయాలని సూచించారు.సిసి మురళీ,గోపాల్ ,ఇఎలు పాల్గోన్నారు.

## నేడు పొదలకూరుకు మంత్రి కాకాణి రాక

**పొదలకూరు మే 24 ప్రభాతవార్త**: పొదలకూరు పట్టణానికి రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గురువారం పొదలకూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తారని వైసిపి అధికార వర్గం తెలియజేసింది.సిహెచ్‌సిలోని ఎక్ స్రే మిషన్‌ను మరియు బెల్ట్‌స్టోరేజి యూనిట్ కేంద్రాన్ని ఆయన ప్రారంభిస్తారని వైసిపి అధికార వర్గం తెలిపారు.ఈమేరకు పొదలకూరులోని ప్రభుత్వ అదికారులు మంత్రి రాకకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వడదెబ్బతో గుర్తు తెలియని వృద్ధుని మృతి



**నెల్లూరు(క్రైం),మే24ప్రభాతవార్త:** నెల్లూరు పట్టణంలోని ఆర్‌టీసి బస్టాండ్ ఎదురుగా వున్న సర్వోదయా కళాశాల ఆవరణలో బుదవారం గుర్తు తెలియని వృద్దుడు(60), మృతి చెందాడు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసు వారికి సమాచారం అందించడంతో నెల్లూరుచిన్నబజారు ఎస్‌ఐ సైదులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించారు. మృతుడు ఆర్టీసి బస్టాండ్ చుట్టుపక్కల తిరుగుచూ మద్యాహ్నం 1 గంట సమయంలో సర్వోదయా కళాశాల ఆవరణలోకి వచ్చి ఎండకుసొమసిల్లి పడిపోయి కదులుతూ వున్నట్లు స్థానికులు తెలిపారు. మద్యాహ్నం 3 గంటల ప్రాంతంలో చనిపోయినట్లు తెలిపారన్నారు. అతనిని పరిశీలించగా మృతుడు బిక్షాటన చేసే వ్యక్తిగా వున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మొయిళ్ల గౌరి



**నెల్లూరు సిటీ,మే24,ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ 21వ డివిజన్‌లో పలు రోడ్డు నిర్మాణ పనులకు వైయస్‌ఆర్‌సిపి నెల్లూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు,స్థానిక కార్పొరేటర్ మొయిళ్ల గౌరి సురేష్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గౌరి మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు,రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే జగన్ ప్రభుత్వ పాలనతోనే సాధ్యమన్నారు.ప్రతి సచివాలయ పరిధిలో సమస్యల పరిష్కారానికి 20లక్షల రూపాయలు కేటాయించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జేసియస్ మండల ఇంచార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి,సచివాలయ కన్వీనర్స్ సుబ్బారావు,వెంగళ్‌రెడ్డి,రమేష్,వెంకయ్య,సాయి,మంజు,మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపినేత వివాహ వేడుకలలో గూటూరు కన్నబాబు



**సంగం మే 24 ప్రభాతవార్త:** సంగం మండలం వెంగారెడ్డిపాళెం టిడిపి నాయకులు కనుమూరు సుధాకర్‌రెడ్డి కుమార్తె నలుగు కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవకర్గం టిడిపి నాయకులు గూటూరు కన్నబాబు పాల్గోని వధువును ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు మండల పార్టీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి జడపల్లి దయాకర్‌గౌడ్, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగు మహిళా అద్యక్షురాలు కొర్రపాటి మంజుల, నాయకులు మెట్టు విజయ్‌కృష్ణారెడ్డి, యువనాయకులు పఠాన్ పయాజ్ తదితరులు పాల్గోన్నారు.

## గ్రీన్‌సిటీ హౌసింగ్ కాలనీకి వెంటనే నీటి సరఫరా చేయాలి



**కావలి, మే 24 ప్రభాతవార్త:** కావలి పట్టణం బుడమగుంట ఇందిరమ్మ గ్రీన్‌సిటీ హౌసింగ్ కాలనీకి యుద్ధప్రాతిపదికన మున్సిపల్ వాటర్ సరఫరా చేయాలని సిపియం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయ డిఎవోను సిపియం పార్టీ నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. బుడమగుంట గ్రీన్‌సిటీ హౌసింగ్ కాలనీకి కొన్ని సంవత్సరాల నుండి మున్సిపల్ తాగునీరు సరఫరా కావడం లేదన్నారు. అక్కడ నివసించే ప్రజలు తాగునీటి సమస్యతో తల్లడిల్లిపోతున్నారన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నీరు కాలనీ పక్క నుంచి పట్టణంలోకి సరఫరా అవుతున్నా కాలనీకి మాత్రం నీరు రాదన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లో పుష్కలంగా నీరు వున్నప్పటికీ ట్యాంకర్ల ద్వారా లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నీటి సరఫరా చేయడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ కాలనీ నీటి సమస్యను ఏళ్ల తరబడి ప్రజాప్రతినిధులు, అధికారులకు చెబుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నీటిని కాలనీకి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, సిపియం నేతలు జి.బాబురావు, టి.సుబ్రమణ్యం, తలపల రత్నం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి సీనియర్ నేత బొట్లగుంట వివాహ మహోత్సవ వేడుకలు



**కావలి, మే 24 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, టిడిపి రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, ఆయన సతీమణి మాజీ ఎంపిటిసి జయలక్ష్మి దంపతుల 50వ వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముసునూరులోని ఆయన నివాసంలో రాత్రి టిడిపి నేతల, అభిమానుల, బంధువుల కోలాహలం మధ్య బొట్లగుంట దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, డాక్టర్ హాలిమౌలాలి, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, ఆమె భర్త టిడిపి లీగల్ సెల్ కావలి నియోజకవర్గ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జెట్టి శేషారెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్, రోహిణి ఆక్వా అధినేత వేలూరి జయచంద్రనాయుడు దంపతులు, పలువురు నేతలు కర్నాటి వెంకట సుబ్బారావు, చిత్తాబత్తిన మాల్యాద్రి, వల్లెపు శ్రీహరి, వెంకటేశ్వర్లు, ఎస్.హరిబాబు, టిడిపి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, పముఖ న్యాయవాది, మాజీ ఏజీపీ పొట్లూరు శ్రీనువాసులు, టిడిపి నేతలు, కార్యకర్తలు, కమ్మ సంఘం నేతలు పాల్గొన్నారు.

## పంటపాలెం పంచాయతీని ప్లాస్టిక్ రహిత తీర్చిదిద్దేందుకు కంపెనీలు కృషి చేయాలి



**ముత్తుకూరు,మే24,ప్రభాతవార్త:** పంటపాలెం పంచాయతీని ప్లాస్టిక్ రహిత గ్రామంగా కంపెనీల యాజమా న్యం ప్రతి ఇంటికి గోని సంచులను పంపిణీ చేయాలని సర్పంచ్ ఆలపాక శ్రీనయ్య అన్నారు. బుధవారం పంచాయతీ పరిధిలో పామాయిల్ కంపెనీ అన్ని కలిసి పర్యావరణ పరిరక్షణపైన అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మంచి వాతావరణాన్ని కల్పించే విధంగా ప్లాస్టిక్ వేస్టేజ్ కలెక్షన్ ప్రోగ్రాం చేయడం మంచి పరిణామం అన్నారు.కంపెనీలకు పారిశ్రామిక ప్రగతి ఎంత ముఖ్యమోపర్యావరణం కూడా అంత ముఖ్యమన్నారు.పంచాయతీ అభజవృద్ధి కంపెనీలు కూడా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం,ఎంపీటీసీ సభ్యులు రావిలా విజయ్‌కుమార్‌రెడ్డి,వై సీపీ సీనియర్ నాయకులుగ్ర హసారథులకన్వీనర్ ప్రభాకర్‌నాయకుడు,సచివాలయ కన్వీ నర్ రావుల వెంకటేశ్వర్లు, నారాయణమూర్తి, విశాల్, వరప్రసాద్, కళ్యాణ్,చంద్రమౌళి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికే జగనన్న మొదటి ప్రాధాన్యత



**అనంతసాగరం,మే24ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చదువుకు మొదటి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని అందువలనే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఈ సంవత్సరం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తపల్లి సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా కొత్తపల్లి పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా కాకూరు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి దాతలుగా ఏర్పాటు చేసిన 10వ తరగతిలో 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన ప్రనత్యేకంగా అభినందించారు. అనంతరం వారికి శాలువాలతో సన్మానించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని , తల్లిదండ్రుల ఆశలను నిజం చేస్తూ విద్యార్థులు కూడా ఉత్తమ మార్కులు సాధిస్తున్నారని వారందరిని ప్రత్యేకంగా అభినందించామన్నారు. అనంతరం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు .ప్రతి వాలంటీర్ విధుల పట్ల ఎంత శ్రద్ధ కనబరుస్తున్నారో తనకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తెలుస్తుందన్నారు. అనంతరం కొత్తపల్లి-కచిరిదేవరాయపల్లి గ్రామాల మధ్య ఇటీవల నిర్మించిన లోవెవల్ బ్రిడ్జ్‌ని ఆయన ప్రారంభించారు. గతంలో చిన్నపాటి వర్షాలకు రెండు గ్రామాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడేదని నేడువంతెన నిర్మాణంతో ప్రజలు కష్టాలు తీరనున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పెయ్యల సంపూర్ణ, ఎంపిడిఓ ఎ.మధుసూధన్‌రావ్, తహసిల్దార్ అన్నదాత రమణరావ్, వ్యవసాయాధికారి కె.శ్రీధర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుదర్శన్‌బాబు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, బి.అగ్రహారం సర్పంచ్ కారుదుంపల లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## రాజమోహన్‌రెడ్డి సూచించిన వ్యక్తికే ఇన్‌చార్జ్ ఇవ్వాలి



**వింజమూరు,మే24ప్రభాతవార్త:**మాజీ ఎంపి, వైసిపి సీనియర్ నాయకులు మేకపాటి రాజమోహ న్‌రెడ్డి సూచించిన వ్యక్తికే ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్‌గా నియమించాలని వింజమూరు మండల వైసిపి నాయకులు ముక్తకంతంతో నిన దించారు. బుధవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృ హంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. వైసిపి సీనియర్ నాయకులు, మాజీ మండల కన్వీనర్ గువ్వల కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎఎంసి మాజీ డైరెక్టర్ మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, వింజమూరు మాజీ ఉపసర్పంచ్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నజీర్‌లు మాట్లాడుతూ వైసిపి ఏర్పాటు నుండి జగనన్న అడుగులో అడుగు వేస్తూ వైసిపి బలోపేతానికి మేకపాటి రాజమోహన్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి కుటుంబంతో ముడిపడి ఉందన్నారు. ఎన్నో ఏళ్ళుగా నియోజకవర్గంలో వారి సొంత నిధులను వెచ్చించి విద్యాలయాలు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రతి గ్రామంలో మేకపాటికి ఒకవర్గం ఇప్పటికీ వారి వెంట నడుస్తూ ఉందన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి లో ఏర్పడిన అనుచితిని తొలగించాలంటే క్రమశిక్షణ కలిగిన వ్యక్తి రాజమోహన్‌రెడ్డి సూచించిన వ్యక్తికే నియోజకవర్గ బాధ్యతలను అధిష్టానం అప్పగిస్తే నాయకులు, కార్యకర్తలకు న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. మేకపాటి నిర్ణయం పరిగణలోకి తీసుకొనకుంటే 2024లో వైసిపికి నియోజకవర్గంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. నియోజకవర్గంపై పట్టుకలిగిన నేత, నేతలందరితో సత్సంబంధాలు కలిగిన వ్యక్తి రాజమోహన్‌రెడ్డేనన్నారు. వింజమూరు మండలంలో గతంలో కాంగ్రెస్‌పార్టీకి , తర్వాత వైసిపికి తప్ప మరేపార్టీకి మెజార్టీ రాలేదన్నారు. మేకపాటిని రాజకీయ దిక్సూచిగా ఈప్రాంత నేతలు భావిస్తారన్నారు. కావున అధిష్టానం ఆలోచించి మేకపాటి రాజమోహన్‌రెడ్డి సూచించిన వ్యక్తికి బాధ్యతలుఇస్తే 2024ఎన్నికల్లో వైసిపి విజయ ఢంకా మ్రోగిస్తుందన్నారు . ఈకార్యక్రమంలో 12పంచాయతీల వైసిపి నేతలు, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ డైరెక్టర్ కొండపల్లి రమేష్, అల్లూరు వాణి, రొడ్డాకొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సేవా మిత్ర అవార్డు గ్రహీతలకు సన్మానం



**వింజమూరు, మే 24 ప్రభాతవార్త:** వింజమూరు మండలం బుక్కాపురం పంచాయతీ సచివాలయం పరిధిలో ఉన్న 19మంది వాలంటీర్లు సేవా మిత్రకు ఎంపిక కాగా వారిని సర్పంచ్ చెరుకూరు రసూల్, ఉపసర్పంచ్ కాటం రమణారెడ్డిలు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని వాలంటీర్లు నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం వాలంటీర్ల సేవలను గుర్తించి వారికి సేవామిత్ర అవార్డులను అందించడం వాలంటీర్లకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కిస్తీపురం సర ్పంచ్ దాట్ల రమణారెడ్డి, కార్యదర్శి విజయమ్మ, నాయకులు పాల్గొన్నారు.

## కాకర్ల ఆధ్వర్యంలో పెళ్ళికానుక పంపిణీ



**వింజమూరు,మే24ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని అశోక్‌నగర్‌లో కర్రా లక్ష్మీదేవి వివాహానికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ పెళ్ళికానుకగా 10వేల రూపాయలను బుధవారం ట్రస్ట్ సభ్యులతో అందించారు. నియోజకవర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలపట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు , స్థానిక ఎమ్మార్పీ ఎస్ నాయకులు మల్లెల తిరుమలేష్, కర్రా మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. .

## విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేయాలి



**వింజమూరు, మే 24 ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో ఎడాపెడాగా విధిస్తు విద్యుత్‌లో కోత లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని బుధవారం ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకటరంగారావ్, వింజమూరు మండల అధ్యక్షుడు దేగా మధులు ట్రాన్స్‌కో ఎఇ వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వేసవితాపం తీవ్రంగా ఉండడంతో విద్యుత్‌కోత ఉండడం వలన చిన్నారులు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. ఉదయం లేచినప్పటి నుండి విద్యుత్‌తో అవసరం ఉంటుందన్నారు. కావున విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## విఎస్ఎస్‌లకు మంచిరోజులు



**చేజర్ల,మే24ప్రభాతవార్త:** జీవకోటి మనుగడకు ప్రాణాధారమై న మొక్కల పెంపకంలో ప్రధానపాత్ర పోషించిన వనసంరక్షణ సమితులకు తిరిగి పూర్వ వైభవం రానుందని నెల్లూరుజిల్లా అటవీశాఖాధికారి ఆవుల చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆదూరుపల్లి అటవీశాఖ ఠాణా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వనసంరక్షణా సమితుల అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అటవీప్రాంతాల్లో మొక్కల పెంపకంలోను, నర్సరీల ఏర్పాటులోను , వన్యప్రాణుల ప్రాణాలను కాపాడడంలోను , అటవీసంపదను రక్షించడంలోను సిబ్బందికి సహాయ సహకారాలను అందిస్తున్న వనసంరక్షణా సమితులకు మంచి రోజులు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలను పెంచడం ద్వారా వచ్చిన ఆదాయంలో వనసంరక్షణా సమితులకు కొంతమేర ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వనసంరక్షణా సమితుల సభ్యులు ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికోస ం ఆ నిధులను వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లోను , పొలాల్లోను గంజాయి మొక్కలను పెంచుతుంటే వెంటనే గుర్తించి అటవీశాఖ అధికారులకు తెలియజేయాలని , వాటిని నాశనం చేయడంలో అటవీ సిబ్బందికి సహకరించాలన్నారు. వన్యప్రాణుల ను వేటగాళ్ళ బారినుంచి కాపాడేందుకు ఎల్లప్పుడూ సిబ్బందికి సహకరించాలన్నారు. విలువైన అటవీసంపద అయిన ఎర్రచందనం, కలప చోరీ కాకుండా చూడాలన్నారు . ఏదైనా సమాచారం ఉంటే అటవీసిబ్బందికి తెలియజేసి వారికి సహకరించాలన్నారు. విఎస్ఎస్‌ల ఆధ్వర్యంలో పెంచిన మొక్కలను అమ్మడం వలన వచ్చే ఆదాయంలో సగభాగాన్ని విఎస్ఎస్‌ల అభివృద్ధికే కేటాయిస్తామన్నారు. గతంలో విఎస్ఎస్‌ల సహకారంతో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారని అప్పట్లో విఎస్ఎస్‌ల ద్వారా చేపట్టిన మొక్కలు వృద్ధి చెంది వాటి ఫలాలను పొందే అవకాశం ఏర్పడిందన్నారు. విఎస్ఎస్‌లు తమ పూర్తి సహాయ సహకారాలను అందించాలన్నారు. విఎస్ఎస్ బాధ్యతలు,, పనితీరు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో రాపూరు రేంజ్ ఆఫీసర్ పందిళ్ళ రవీంద్రబాబు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కె.వి.ప్రసాద్, వై.మస్తానయ్య, నాయబ్‌రసూల్, స్క్వాడ్ సెక్షన్ ఆఫీసర్ వరప్రసాద్, శ్రీనివాసులు, బీట్ ఆఫీసర్లు కాకర్ల రాజేశ్వరి, భాగ్యరాజ్, రాహుల్, జనార్ధన్, విఎస్ఎస్‌ల అధ్యక్షులు, వైస్‌చైర్మెన్‌లు, సభ్యులు , అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నాగారపమ్మ ఉత్సవాలు



**వరికుంటపాడు, మే24, ప్రభాతవార్త:** మండలంలోని తొడుగుపల్లి గ్రామంలో దిర్శి దనింకుల కుటుంబల ఆద్వర్యంలో గతనాలుగురోజులుగ నాగారపొమ్మ ఉత్సవాలు ఘనంగ నిర్వహించారు. పట్నాలు ఎక్కడం వివిదరకాల సాంగాలతో పూజలు నిర్వహించారు. అమ్మవారికి గ్రామోత్సవం ఘనంగ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాల తోపాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు.అమ్మవారి ఆలయాన్ని వివిద రకాల పూలతో విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఈకార్యక్రమాన్ని వీక్షించడానికి చుట్టుప్రక్కల గ్రామల ప్రజలు ఆచారవంతులు తరలి వచ్చారు.

## కనిగిరి రిజర్వాయర్‌ని కాపాడండి



**బుచ్చి మే 24 ప్రభాతవార్త** ఎంతో చరిత్ర కలిగిన కనిగిరి రిజర్వాయర్‌ని కాపాడలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. కనిగిరి రిజర్వాయర్ లోని బుచ్చిరెడ్డిపాళెం, దగదర్తి,కోవూరు,కొడవలూరు,అల్లూరు మరి కొన్ని మండలాల రైతులు రెండు కార్లు పండించుకుంటు కనిగిరి రిజర్వాయర్‌పైన ఆధారపడి ఉన్నారని బిజెపి టౌన్ అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు,జిల్లా బిజెపి కార్యదర్శి కాసా శ్రీనివాసులు తెలిపారు. తహసిల్దారు కార్యాలయం వద్ద జరిగిన ఆందోళన కార్యక్రమంలో వారు మాట్లాడుతు కనిగిరి రిజర్వాయర్ కట్టను సుమారు 60 నుండి 70 అడుగులు లోతు గ్రావిల్ తవ్వేశారని వారు ఆరోపించారు.ఎదైన ఉధృతమైన వరద వస్తే బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కొని ్న గ్రామాలు పూర్తి స్దాయిలో మునిగి పోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రావిల్ మాఫియాపైన కేసులు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.అలాగే బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్‌కి వినతి పత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, మహిళా మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి అరూరు నాగవేణి, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి చేవూరు వినయ్‌నారాయణ, ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ల నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మయ్య,మండల ప్రధానకార్యదర్శి గంగపట్నం శ్రీనివాస్‌తేజా, మహిళా మోర్చ మండల అద్యక్షులు జడపల్లి రమణమ్మ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు కావలి ఆర్డీవో కార్యాలయంలో ఎండియు ఆపరేటర్లకు శిక్షణా కార్యక్రమం

**బిట్రగుంట, మే 24 ప్రభాతవార్త** రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 25వ తేదిన బయోమెట్రిక్ ఐరిష్‌కు సంబంధించి ఒక రోజు కావలి ఆర్డీవో కార్యాలయంలో మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఆపరేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కావలి సిపిల్ సప్లయిస్ డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకట్రామిరెడ్డి తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో బోగోలు, కావలి రూరల్, జలదంకి మండలాల్లోని యండియు ఆపరేటర్లు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారు. జూన్ 1వ తేది నుండి రేషన్ మొబైల్ వాహనాల వద్ద వేలిముద్రలు పడని వినియోగదారులకు ఐరిష్ ద్వారా రేషన్ పంపిణీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా శిక్షణతో పాటు పరికరాలను మొబైల్ డిస్ట్రిబ్యూషన్ ఆపరేటర్లకు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఈనెల 28 నుండి అంకాళమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు



ఉదయగిరి మే 24 ప్రభాతవార్త ఉదయగిరి మండలం గుడినరవ గ్రామంలోని శ్రీ అంకా ళమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 28 నుండి 30వ తేది వరకు వార్షిక బ్రహోత్స వాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమీటి ధర్మకర్త లుతెలిపారు. ఈనెల 28 వ తేది ఆదివారం అంకళామ్మ గడపకుండ ఊరేగింపు ఉదయం 9 గంటలకు నిర్వహించననున్నట్లు వారు తెలిపారు.అలగే రాత్రి పది గంటలకు అమ్మవారి గ్రామోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించన్నుట్లు వారు పేర్కున్నారు.29 వ తేది సోమవారం ఉదయం 10 గంటలకు పోతురాజు ,పాప ఊరేగింపు, అదే విధంగా ఆరోజు రాత్రి 8 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు.30 వ తేది చివరిరోజు మంగళవారం ఉదయం 9 గంటలకు ఎడ్లబండి లాగు పందెం, మద హ్యం అన్నదానం, సాయి ంత్రం బండ్ల పొంగళ ్ళ,కుంకుమార్చన జరుననని తెలిపారు.ఈకార్యక్రమానికి నిర్వా హణ సమన్వయకర్తలుగా మట్లకొండయ్య,మట్ల అంకయ్య,బాలిబోయిన రమణయ్య, శ్యాఘం ఓబుల్‌రెడ్డి, ఉదయగిరి మాజీ వైస్ ఎంపిపి బాలిబోయిన శ్రీను వ్యవహరించనున్నారు. భక్తులందరు పెద్దఎత్తునన పాల్గొని తీర్ద ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృఫకు పాత్రులు కావాలని వారు పిలుపు నిచ్చారు.



## సచివాలయంలో స్పందన కార్యక్రమం తనిఖీ

**బిట్రగుంట, మే 24 ప్రభాతవార్త** బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు సచివాలయంలో బుధవారం స్పందన కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ఎంపిడివో శ్రీదేవి తనిఖీ చేశారు. స్పందన కార్యక్రమానికి సంబంధించిన అర్జీల రిజిష్టర్ల తనిఖీతో పాటు అర్జీల క్లీయరెన్స్, పెండింగ్‌లో వున్న వాటి గురించి ఆమె ఆరా తీశారు. అనంతరం అనంతబొట్లవారికండ్రిక ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వాలింటర్లీకు ఘన సన్మానం

ఉదయగిరి మే 24 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని వెంగళరావునగర్ సచివాయలంలో వాలింటర్లీకు వందనం కార్యక్రమాన్ని ఎంపిడిఓ హైజాక్ ప్రవీణ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వాలింటర్లీను సత్కరించిన ఆయన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతు వాలింటర్లీ మరింత బాద్యతగా ప్రజలకుసేవ చేయాలని,ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొని రావాలని కోరారు. పంచాయితీ కార్యదర్శి అమర్‌నాద్‌రెడ్డి, గ్రామ పెద్దలు,సచివాలయ సిబ్బంది వాలింటర్లు పాల్గొన్నారు.



## జగనన్న సంక్షేమపథకాలు ప్రతి ఇంటికి అందాలి

**కలువాయి మే 24 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులైన ప్రతి ఇంటికి అందాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అన్నారు.మండలంలోని మాదన్నగారిపల్లి సచివాలయ పరిధిలో చింతలపాలెం,రామన్నగారిపల్లి గ్రామాలలో బుధవారంగడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో గడగడపకు తిరుగుతు రాష ్ట ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలు లబ్దిదారులకు ఏ మేర అందాయని తెలుసుకున్నారు. అదే విధంగా పలు చోట్ల ప్రజల నుండి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు త్వరితగతిన పూరి ్త చేయాలని రాంకుమార్‌రెడ్డి ఆదేశించారు.ప్రతి గడపలో ఆప్యాయంగా పలకించి ప్రజలు స్వాగతం పలుకుతున్న విధానాన్ని చూస్తే 2024లో తప్పకుండా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి సిఎంకావడం తధ్యమని అనిపిస్తుందని అన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన రాంకుమార్‌రెడ్డికి కలువాయి జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రామస్తులు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, మండల

## మందాకృష్ణ మాదిగను విమర్శించే స్థాయి మంత్రి పెద్దిరెడ్డికి లేదు




**కావలి, మే 24 ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, మహజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధ్యక్షులు మందాకృష్ణ మాదిగను విమర్శించే స్థాయి మంత్రి పెద్దిరెడ్డికి లేదని నేతలు తీవ్రస్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ యేసురత్నం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చేవూరు వరప్రసాద్, ఎంఎస్‌పి జిల్లా మహిళా అధ్యక్షురాలు గౌరా జానకి, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్‌కుమార్, జిల్లా కోకన్వీనర్ కొణిజేటి రామమోహన్‌లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో దళిత, గిరిజనులపై దాడులను నిర్వహిస్తూ గత రెండు రోజుల క్రితం విజయవాడలో అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ పాల్గొన్నారన్నారు. ఆయన కొన్ని డిమాండ్లు కూడా చేశారన్నారు. అయితే దానిని దృష్టిలో పెట్టుకొని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మందాకృష్ణ మాదిగ పెయిడ్ ఆర్టిస్ట్ అనడం దుర్మార్గమన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇచ్చి మందాకృష్ణ మాదిగను అనేక సమావేశాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఇప్పుడు మందా పెయిడ్ ఆర్టిస్ట్ ఎలా అయ్యారో చెప్పాలన్నారు. తెలంగాణాలో జగన్మోహన్‌రెడ్డి ఓదార్పు యాత్రను టిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటే ఆనాడు మందాకృష్ణమాదిగ జగన్‌కు మద్దతు ఇచ్చిన విషయం మర్చిపోయారా అని వారు ప్రశ్నించారు. దళితులపై దాడులు జరుగుతుంటే దళిత సంఘాలు, దళిత నేతలు ప్రశ్నించకపోతే ఎవరు ప్రశ్నిస్తారన్నారు. ఈ రాష్ట్రంలో దళితుల, గిరిజనులపై తరచుగా దాడులు జరుగుతున్నాయని దుయ్యబట్టారు. మందాకృష్ణ మాదిగకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు వున్నారన్న విషయం తెలుసుకోవాలన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెంటనే క్షమాపణ చెప్పకపోతే పరిస్థితులు తీవ్రరూపం దాల్చుతాయని హెచ్చరికలు చేశారు.

## వైఎస్సార్ పశు బీమాపై పాడి రైతుల్లో అవగాహన పెంచాలి



**కోవూరు, మే 24ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖలో ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశు బీమాపై పాడి రైతుల్లో పూర్తిస్థాయిలో అవగాహన పెంచేలా పశు సంవర్ధక శాఖ సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మాధవీలత అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో బుధవారం పశు సంవర్ధక సహాయకులకు ఈ పథకం అమలు తీరుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేలు జాతి పశువులు సంబంధించి 30 వేలు, నాటు పశువులకు 15 వేలు, మృతిచెందితే నష్టపరిహారం వస్తుందన్నారు. దీనికి సంబంధించి పాడి రైతులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయాలన్నారు. ఇన్సూరెన్స్ నగదును దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పాడి రైతులు ఎస్సీ, ఎస్టీ వర్గాల 20 శాతం చెల్లిస్తే మిగిలిన 80 శాతం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన గానీ, ప్రమాదాల వలన గానీ, విద్యుత్ షాక్ వలన మృతిచెందితే ఈ ఇన్సూరెన్స్ లభిస్తుందన్నారు. దీనికి సంబంధించి రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉన్న పాడి రైతులు సంబంధిత పశు సహాయకులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యులు డాక్టర్ చంద్రమోహన్ ఈ పథకానికి సంబంధించిన పలు విషయాలపై వారికి అవగాహన కల్పించారు.

## నాడు-నేడు పనుల్ల అలసత్వం వద్దు



**కోవూరు, మే 24ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని రెండవ విడత నాడు- నేడు పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులు అలసత్వం లేకుండా జూన్ 12వ తేది లోగా నిర్మాణాలు పూర్తి కావాలని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన దీనికి సంబంధించి మండల విద్యాశాఖ అదికారి రహీమ్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు నిర్మాణాల విషయంలో మరింత వేగవంతం అయ్యేందుకు సంబం ధిత సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి కృషి చేయాలన్నారు. అదేవిధంగా నాడు-నేడు పుల్లో అలసత్వం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధలకు లోబడి పనులు సాగాలన్నారు. ఈ సందర్భంఆ ఆయన మండ లంలోని అన్ని సచివాలయాల్లో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కల్పన ఉన్నారు.

## సర్కిల్ కార్యాలయంలో ఎస్పై పుట్టినరోజు వేడుకలు



**కోవూరు, మే 24ప్రభాతవార్త :** కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వ రరావు పుట్టిన రోజు వేడుకలను కోవూరు సర్కిల్ కార్యాల యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కోవూరు జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, నేతలు ప్రసాద్, మల్లికార్జున్‌రావు, జానా గౌడ్, జగదీష్, కోఆప్షన్ సభ్యులు జుబేర్, తదితరులు ఎస్సైను కలిసి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. కొడవలూరు ఎస్సై సుబ్బారావు, కోవూరు సర్కిల్ కార్యాలయ పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రతి పొదుపు మహిళకు ఇన్సూరెన్స్ తప్పనిసరి



**కోవూరు, మే 24ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పొదుపు గ్రూపుల్లో ఉన్న మహిళలు తప్పనిసరిగా వారి ఖాతా ఉన్న బ్యాంకులో తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సంఘమిత్ర ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో బుధవారం సీసీలతో కలిసి వీవోఏలకు ఇన్సూరెన్స్ పథకంపై అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా పథకం కింద 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలు సంవత్సరానికి 430 రూపాయలు ఇన్సూరెన్స్ చేస్తే వారికి సాధారణ మరణం కింద 2 లక్షల రూపాయలు భీమా వస్తుందన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకం కింద 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల వయస్సు గల మహిళలు 20 రూపాయలు చెల్లిస్తే వారికి ప్రమాద భీమా కింద 2 లక్షల రూపాయలు భీమా వస్తుందన్నారు. ఇటువంటి పథకాలపై మహిళల్లో అవగాహన కల్పించి ప్రతి మహిళ తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించేలా వీవోఏలు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో సీసీలు రాజశేఖర్, శౌరీ, రాము, తదితరులు ఉన్నారు.

## 50శాతం రాయితీపై పచ్చిరొట్టవిత్తనాలు

**వలేటివారిపాలెం మే 24 ప్రభాతవార్త** రైతుల సంక్షేమార్ధం పచ్చిరొట్టవిత్తనాలను 50శాతంతో సబ్సిడీతో అందచేయనున్నట్లు ఏవో హేమంత్‌భరత్‌కుమార్‌తెలిపారు. కేజీ 1కి జీలుగ రూ.79లు, జనుములు రూ.84లు, పిల్లిపెసర రూ.97లు చెల్లించాల్సి ఉందన్నారు. ఆసక్తి గల రైతులు పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆదార్‌కార్డుతో వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు.

## మాల మహానాడు యూత్ జిల్లా అధ్యక్షుడుగా గిరీష్



**కోవూరు, మే 24ప్రభాత వార్త** : నెల్లూరు జిల్లా మాల మహా నాడు యూత్ జిల్లా అధ్యక్షుడుగా కోవూరుకు చెందిన కె. సోమా గిరీష్‌ను ఎంపిక చేసినట్లు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు నత్తా యోనా రాజు తెలి పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానంతో దివంగత పీవీ రావు ఆశయ సాధన కోసం నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు , ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు గిరీష్ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరీష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టిన జాతీయ అధ్యక్షులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి యజేస్తున్నామన్నారు.


**డాక్యుమెంటు పోయినది**

కావలి వెంగళరావు నగర్, కొల్లా సురేష్ బాబు తండ్రి మాలకొండయ్య (లేట్) కు సంబంధించిన నెంబరు 3907/ 201 గల ఒరిజినల్ డాక్యుమెంట్ కావలి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు సెల్ నెం: 98491 23715

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Sri.Kakularam Suresh, S/o. K.Parvathaiah, R/o. H.No.7-1-8, Sai Nagar Colony, Hanuman Temple, Bairamalguda, R.R. District-500 079 is intending to purchase the Open Land bearing Plot No.8. admeasuring 472 Sq.yards or 394.63 Sq.mtrs, in Sy.No.94, situated at **INJAPUR Village.** Abdulla purment Mandal, Ranga Reddy District with the boundaries **NORTH** - 30' wide Road. **SOUTH**- Plot No.9, **EAST** - Plot No.4. **WEST** - Neighbour's Land from its original owner Sri.Arella Srikanth. S/o. Arella Kondalaiah, R/o. Charakonda, Vangoor, Mahabub nagar District and thereby paid the sufficient sale consideration.

That if any person/s have any objections or claims in respect of the above property, may contact the undersigned along with all original documents within (7) days from the date of this publication. failing which my client shall complete the sale transaction and thereafter no such claims or objections entertained.

**Sd/- (PANUGANTY ARUN KUMAR)**
**Advocate**
1-5-636, New Maruthinagar,
Kothapet, Medchal-Malkajgiri District
**Ph.No. 9703436129**


## సామాన్యులపై మోయలేని భారం



**కోవూరు, మే 24ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై భారం మోపడంలో పోటీలు పడుతున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చంద్రా రాజగోపాల్ పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో సీపీఎం కార్యకర్తల ముగింపు శిక్షణా తరగతులను బుధవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతటా ఒకే పని విధానం అని చెప్పిన ప్రధానమంత్రి జీఎస్‌టీ పరిదిలోని పెట్రోల్, డీజిల్‌ను ఎందుకు చేర్చ లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రూ. 450 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను 1180 కు పెంచిన ఘనత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశా న్నంటుతున్నాయన్నారు. ఈ విధంగా సామాన్యులపై మోయలేని భారం మోపుతున్నా వైసీపీ ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రిగానీ ఎందుకు మాట్లాడడం లేదో ప్రజలకు వివరించాలన్నారు. మోటార్లకు మీటర్లు బిగించి దేశంలోనే మన రాష్ట్ర రైతుల మెడలకు ఉరితాళ్లు కడుతున్నారన్నారు. జగనన్న ఇళ్ల స్థలాలకు సేక రించిన భూమిలో కోట్లాది రూపాయలు కమీషన్లుగా ముట్టాయన్నారు. అభివృద్ధి పథకాల పేరుతో ఆంధ్రప్రదేశ్ రుణాంధ్రప్రదేశ్‌గా మారిందన్నారు. రాబోయే రోజుల్లో భావితరాలు బ్రతకాలంటే కష్టతరం కా నుందన్నారు. వామపక్షాలు ప్రజలకు అండగా ఉండి ప్రజాపోరు బాట నడపాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. సీపీఎం నాయకులు శేషయ్య, దయాకర్, టి. గోపాల్, జి. శ్రీనివాసులు,మల్లికార్జున, కోటే శ్వరరావు,సురేంద్ర, నరసయ్య, పెద్దబ్బయ్య,బుజ్జయ్య, విజయ్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై. సుజాతమ్మ తదితరులు ఉన్నారు.

## మొబైల్ ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, మే 24ప్రభాతవార్త : కోవూరు మండలంలోని ఎంపక చేసిన గ్రామాల్లో ఈ నెల 31వ తేది వరకు మొబైల్ ఆధార్ అప్‌డేషన్ క్యాంపులను నిర్వహిస్తున్నామని, ఈ సేవలను ఆయా గ్రామాల్లో ఉ న్న ప్రజలు పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. ఇనమడుగు గ్రామ పంచాయతీలో ఈ నెల 20వ తేది వరకు ఈ క్యాంపు ఉంటుందని, అదేవిధంగా వేగూరులో ఈ నెల 30, 31 తేదీల్లో , గంగవరం పంచాయతీలో ఈ నెల 25వ తేది వరకు, పోతిరెడ్డిపాలెం పంచాయతీలో ఈ నెల 30,31 తేదీల్లో ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, ఈ సేవలను ఆయా గ్రామాల్లోఉన్న ప్రజలు ఉపయో గించుకోవాలన్నారు.

## వైద్యం వికటించి మృతి చెందిన తన్విత మృతిపై విచారణ



**బుచ్చి మే 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం నగరపాలక పంచాయితీలోని ఒ ప్రవేటు వైద్యశాలలో వికటించి చిన్నారి త న్విత మృతి చెందిన ఘటన పైన ప్రోగ్రాం ఆఫీసర్ దయాకర్ విచారణ నిర్వ హించారు. మొ దట ఆయన రామ చంద్రాపురం గ్రామానికి వెళ్లి చెందిన తన్విత కుటుంబ ు భ్యులను ఆయన విచారించారు. పూరి ్త స్దా యిలో వివరాలు తీసుకున్నారు. ఇన్ చార్జి డిఎంఅండ్ హెచ్ ప్రసాద్ ఆదేశాను సారం విచారణ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.24 గంటలు హాస్పటల్ అంటే స్టాఫ్ నర్సలు ఉండాలని అలా కాకుండా ఎఎన్ఎంలు ఉన్నారని ఇది సరికాదని అన్నారు. మృతి చెందిన తన్విత స్వగ్రామం దగదర్తి కాగా వాళ్ల తాత గ్రామంలోని రామచంద్రాపురంలో ఉంటున్నట్లు తెలిపారు. తన్విత మృతిపై పూర్తి స్దాయిలో విచారణ చేస్తామని తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని వైద్య శాలలో డాక్టర్ అందుబాటులో లేరని సెల్‌లో మాట్లాడడం జరిగిందని,అలాగే నర్సులతో కూడా మాట్లాడడం జరిగిందని పూర్తి స్దాయిలో వివరాలు డిఎంఅండ్ హెచ్‌ఒకి అందజేస్తామని వారు తెలిపారు.

## దళిత, గిరిజనులకు శిక్షణ ఇచ్చే సంస్థలను రద్దు చేయడం దుర్మార్గం

**కావలి, మే 24 ప్రభాతవార్త** ఆలిండియా సివిల్ సర్వీస్ ఉద్యోగాలలో దళిత, గిరిజనులకు శిక్షణ ఇచ్చే సంస్థలను రద్దు చేయడం దుర్మార్గమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి దుయ్యబట్టారు. ఈ చర్యల్ని నిరసిస్తూ బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. కావలి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న పాలనలో దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు అందలేదన్నారు. అంతేకాకుండా ఆలిండియా సివిల్ సర్వీస్ ఉద్యోగాలు కూడా వారి దరిచేరలేదన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో సంక్షేమ భవనాల ద్వారా సివిల్ సర్వీస్ శిక్షణ ఇచ్చి నెలకు పారితోషకం అందజేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆనాడు దాదాపు 2 వేల మందికి శిక్షణ ఇచ్చారన్నారు. దీంతో అనేక మంది దళిత, గిరిజనులు ఆలిండియా స్థాయిలో ఉద్యోగాలు అందుకునే వారన్నారు. శిక్షణ ఇచ్చే సంస్థలను రద్దు చేయడం దళితుల భవిష్యత్‌ను దెబ్బతీయడమేనన్నారు. శీనయ్య, జెడ్డా వాసు, జరుగుమల్లి విజయ రత్నం, లక్ష్మినర్సు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పోకూరు చెరువులో తవ్వకాలు అడ్డుకున్న టీడీపీ

**వలేటివారిపాలెం, మే 24 ప్రభాతవార్త** మండలంలోని పోకూరు చెరువులో జరుగుతున్న మట్టితవ్వకాలను బుధవారం తెదేపా ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిలిపివేశారు. మాలకొండ నుంచి సింగరాయకొండ వరకు గల 167బి జాతీయ రహదారి విస్తరణ పనులను విజయవాడకు చెందిన వల్లభనేని కన్‌స్ట్రక్షన్‌కు చెందిన కాంట్రాక్టరు నిర్వహిస్తున్నారు. ఇందుకు గానూ పోకూరు చెరువులో మట్టిని వినియోగిస్తున్నారు. అయితే నిబంధనలను అతిక్రమించి చెరువును పాడు చేస్తున్నారని ఆయనకు సమాచారం అందడంతో ఆయన రంగంలోకి దిగారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్‌కి తెలియచేశారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో బుధవారం తెదేపా శ్రేణులతో కలిసి సంఘటనా స్దలికి చేరారు.అక్కడ టిప ్పర్‌లు,పొక్లెయినర్‌తో జరుగుతున్న మట్టితవ్వకం పనులును నిలుపుదల చేశారు.ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మీటర్‌లోతులో 4వేల క్యూబిక్ మీటర్లు గ్రావెల్‌ను తీసుకునేందుకు అనుమతి తీసుకుని,ఇందుకు బిన్నంగా 10అడుగులలోతులో 10రెట్లు మట్టిని తరలించారన్నారు.నెలరోజులుగా రాత్రింబవుళ్లు వందల టిప్పర్లలో ఇదేపనిలో ఉన్నాయని వివరించారు. స్దానిక వైసీపీ ఎమ్మెల్యే మరియు అధికారుల అండదండలతో ఈ అక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఆదారాలతో కలెక్టర్‌కి పిర్యాదు చేసినా అధికారులు కన్నెత్తి చూడలేదన్నారు. ఇలాంటి అక్రమార్కుల ఆటకట్టిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం,పార్టీనాయకులు గట్టమనేని చెంచురామయ్య, గట్టమనేని లక్ష్మినరసింహం, నవులూరి హనుమంతరావు, వెంకటేశ్వర్లు, సుబ్బానాయుడు,వెంకటరావు, ఇంటూరి సీతయ్య, నలమోతు రవీంద్ర, బెంజమన్, శిఖామణి, నాగభూషణం, ఉన్నం పాండు, తానికండ సింహాద్రి, నవులూరి రాజా, గోచిపాతల మోషే, తదితరులు ఉన్నారు.

